www.prajasakti.com
ప్రజాశక్తి
సోమవారం 1 జనవరి 2024
5
అన్నమయ్య



'ఆదిత్య'కళాశాల అధ్యాపకునికి డాక్టరేట్

ప్రజాశక్తి-మదనపల్లి



మదనపల్లి సమీపంలోని ఆదిత్య ఇంజినీరింగ్ కళాశాల, కంప్యూటర్ సైన్స్ విభాగానికి చెందిన అధ్యాపకులు కె. లక్ష్మయ్య అసోసియేట్ ప్రొఫెసర్ సమర్పించిన అంశం 'డెన్సిటీ అండ్ డిస్టెన్స్ బేస్డ్ ఆప్టిమైజ్ క్లస్టరింగ్ మెథడ్స్ ఫర్ అనాలసిస్ ఆఫ్ స్పేషియల్ డేటా' జెఎన్‌టియు హైదరాబాద్ వారు పిహెచ్‌డి, గౌరవ డాక్టరేట్ అవార్డు సమర్పించారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ఆర్. రామ్మోహన్‌రెడ్డి, ప్రెసిడెంట్ ఎన్.నాగ మల్లారెడ్డి, డైరెక్టర్ డాక్టర్. ఎస్.రామలింగారెడ్డి, ప్రిన్సిపల్ డాక్టర్ కె.సతీష్ బాబు, అధ్యాపకులు కె.లక్ష్మయ్య, హెచ్‌ఒడిలు అభినందించారు.

ఉద్యమం ఆపే ప్రసక్తే లేదు

20వ రోజూ కొనసాగిన అంగన్వాడీల సమ్మె

తమ న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలంటూ అన్నమయ్య జిల్లాలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం నాటికి 20 వ రోజుకు చేరుకుంది. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఐసిడిఎస్, తహశీల్దార్, ఎంపిడిఒ కార్యాలయాల ఎదుట అంగన్వాడీలు పెద్ద ఎత్తున ఆందోళనలు కొనసాగిస్తున్నారు. ఆటా పాటలతో తమ నిరసనలు తెలియజేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అంగన్వాడీలు మాత్రం సమస్యలు పరిష్కారమయ్యే వరకూ సమ్మె విరమించేది లేదంటూ నినాదాలు చేశారు. అంగన్వాడీల సమ్మెకు పార్టీలు, ప్రజలు, ప్రజా సంఘాల నుంచి సంపూర్ణ మద్దతు లభిస్తోంది.



రాయచోటిలో ఆందోళన చేస్తున్న అంగన్వాడీలు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మె ఆపే ప్రసక్తే లేదని అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దొమ్మరాజు భాగ్యలక్ష్మి, ప్రాజెక్టు అధ్యక్షురాలు వి.సిద్ధమ్మ అన్నారు. ఆదివారం రాయచోటిలోని కలెక్టరేట్ ఎదుట ఆట పాట, సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడీల సమ్మె 20వ రోజుకు చేరినా ప్రభుత్వం మొండిగా వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేతనాల పెంపు, గ్రాట్యూటీ అమలు తదితర విషయాల్లో ప్రభుత్వం నోరు మెదపలేదన్నారు. గతంలో నిర్వహించిన చర్చల్లో మినీ సెంటర్లను మెయిన్ సెంటర్లుగా మారుస్తామని అంగీకరించారని, ఇప్పటి వరకు దీనికి సంబంధించిన జిఒ ఇవ్వలని వాపోయారు. అంగన్వాడీ గ్రేడ్-2, సూపర్‌వైజర్ 560 పోస్టులు ఇచ్చామని మంత్రి ఉషశ్రీ చరణ్ అబద్ధాలు ఆడుతున్నారన్నారు. తమ సమ్మెకు లిబ్దిదారుల నుంచి అపూర్వ మద్దతు లభిస్తుందని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాలను తెరవాలని ప్రభుత్వం నాలుగు శాఖలతో తలకిందులుగా తపస్సు చేసిందన్నారు. ఇప్పటి వరకు ఒక్క పిల్లాడికి కూడా సరైన తిండి పెట్టలేకపోయిందన్నారు. ప్రభుత్వం అద్దెలు ఇవ్వకపోయినా గర్భిణులు, బాలింతలకు పోషణ అందించామన్నారు. తమ ఆందోళనకు ప్రభుత్వం దిగి రాకపోతే జనవరి నుంచి పోరాటాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు. తమ ఆందోళనలకు రాజకీయ పార్టీలు, కార్మిక,ప్రజా సంఘాలు,లౌకిక ప్రజాతంత్ర వాదులు, ప్రజలు మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ లీడర్లు విజయమ్మ, రామంజులమ్మ, నాగమణి, అరుణ, మస్రూన్ బి.సుమలత, వనజ, ప్రవీణ, సబీనా, రమీజా, ఇందిరమ్మ పాల్గొన్నారు. **రైల్వేకోడూరు :** అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారానికి 20వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా అంగన్వాడీలో 20వ అంకె ఆకారంలో మానవహారం ఏర్పాటు చేసి నిరసన తెలియజేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు, సిహెచ్ చంద్రశేఖర్. ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు పి .జాన ప్రసాద్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్ యూనియన్, సిఐటియు అనుబంధం, ప్రాజెక్టు, గౌరవ అధ్యక్షులు, వనజ కుమారి , అధ్యక్షురాలు, రమాదేవి, వర్కింగ్ ప్రెసిడెంట్, రాధా కుమారి, మండల కార్యదర్శి జి. పద్మావతి, వెన్నెల,దుర్గ, శిరీష, లీలావతి, జయకుమారి, సుజాత, మునీంద్ర, ఈశ్వరమ్మ, కుమారి, నాగరాణి, వాణి, స్వర్ణలత, గీత, సురేఖ, కళ, రెడ్డమ్మ, రోజా, చెంచులక్ష్మి, బేబీ, సునీత, ఎఐటియుసి నాయకులు సరోజ నిర్మల నాగమణి పాల్గొన్నారు.



రైల్వేకోడూరులో 20 ఆకారంలో కూర్చున్న అంగన్వాడీలు

అ'ధర'హో..

- పండ్లు, స్వీట్స్, బొకేల ధరలకు రెక్కలు
- భారీగా ఫ్లెక్సీల ఏర్పాటు
- నేడు 2024 నూతన సంవత్సర వేడుకలు

ప్రజాశక్తి -రాయచోటి

నూతన సంవత్సర వేడుకలు అంటేనే స్వీట్లు, కేకులు, పూలు, పండ్లు తప్పక కొంటారు. 2023 పూర్తయి 2024వ సంవత్సరానికి నూతన సంవత్సరం వేడుకలను అన్నమయ్య జిల్లాలో ఘనంగా నిర్వహించుకుంటున్నారు. అధికారులకు, నాయకులకు, ప్రజాప్రతినిధులకు కింది స్థాయి ఉద్యోగులకు, అభిమానులు, కార్యకర్తలు కలిసేటప్పుడు వారికి పూలమాలలు వేసి బుకే అందించి కేకులు కట్ చేయించడం నూతన సంవత్సర ఆనవాయితీ. కొందరు విచ్చలవిడిగా డబ్బులు వెచ్చించి వాటిని కొనుగోలు చేసి నూతన సంవత్సరం వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. మరికొందరు ఏకంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు అంటూ ఎక్కడబడితే అక్కడ భారీ ఎత్తున ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి వారి అభిమానాన్ని చాటుకుంటూ ఉంటారు. ఇది ఇలా ఉంటే తెలుగుదేశం, వైఎస్ఆర్, కాంగ్రెస్, బిజెపి, జనసేన వంటి ముఖ్య నాయకులను ఎన్నికలు త్వరలో రానున్న సందర్భంగా రాయచోటి, రాజంపేట, రైల్వే కోడూరు, పీలేరు, మదనపల్లి, తంబల్ల పల్లి ప్రాంతాలలో ముఖ్యంగా అన్ని పార్టీల ప్రధాన నాయకులు ఉండడం గమనార్హం. వారిని కలిసేందుకు ఆయా పార్టీలకు సంబంధించిన కిందిస్థాయి నాయకులు, అభిమానులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో వెళ్లి వారిని కలిసి పూలమాలలు వేయడం బొక్కెలు అందించడం, స్వీట్లు పంచిపెడుతున్నారు. నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా పండ్లు, పూలు, కేక్‌ల ధరలకు రెక్కలు వచ్చాయి. ఆపిల్ పండ్లు మామూలుగా కిలో రూ. 150ఉండగా కొత్త సంవత్సరం వేడుకలతో రూ. 270 కు చేరుకుంది. బొకేలు, పూలమాలల ధరలు ఒక్కసారిగా అందనంత ఎత్తుకు చేరుకున్నాయి. ఇదిలా ఉండగా నాయకులను కలిసేందుకు వచ్చిన అభిమానులు, కార్యకర్తలు, అధికారుల కోసం ఆయా పార్టీల నాయకులు ముందస్తుగానే ఉదయం వారి వారి కార్యాలయాల వద్ద అల్పాహార విందులను ఏర్పాటు చేస్తున్నారు. అధికారులు తమపై అధికారులకు తప్పకుండా కలిసి గ్రీటింగ్ చెప్పడానికి వెళ్లాలంటే కచ్చితంగా పండ్లు, కేక్ పూలమాలలు, బొకేలు తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడింది. అధికారులు పాలకపక్ష శాసనసభ్యులు, ఎమ్మెల్సీలు వివిధ నాయకులను కూడా కలిసి వారు శుభాకాంక్షలు తెలియజేసేందుకు వెళుతుంటారు. పోలీసులు శాఖలో ఉన్నతాధికారులను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తారు. ఇదే అదునుగా భావించి పట్టణాలలో రెస్టారెంట్లలో బిర్యానీ ఆఫర్లతో ఏర్పాటుచేసి వారి వారి వ్యాపారాలలో వారు నిమగ్నం అవుతున్నారు. ఏది ఏమైనప్పటికీ 2024 నూతన సంవత్సర వేడుకలను వేడుకలను ప్రజలు ఘనంగా నిర్వహించుకుంటున్నారు.



మార్కెట్‌లో పూల విక్రయాలు



ప్రశాంత వాతావరణంలో వేడుకలు : ఎస్‌పి

ప్రశాంతమైన వాతావరణంలో 2024వ సంవత్సరం వేడుకలను ప్రజలు, నాయకులు ,అధికారులు జరుపుకోవాలని అన్నమయ్య జిల్లా ఎస్‌పి కృష్ణారావు పేర్కొన్నారు. ముఖ్యంగా యువకులు నడిరోడ్లపై కేకులు కట్ చేసి కేరింతలు పెడుతూ ప్రజా జీవనానికి ఇబ్బంది కలిగించకుండా ప్రవర్తించాలన్నారు. మద్యం సేవించి ఎక్కడపడితే అక్కడ అల్లర్లు చేసిన అలాంటి వారిపై ఉపేక్షించేది లేదన్నారు. ప్రజలందరూ ప్రశాంతమైన వాతావరణంలో నూతన సంవత్సరాన్ని ఘనంగా జరుపుకోవాలిన్నారు.

ఉద్యోగులను విస్మరిస్తే పతనమే



మోకాళ్లపై నిల్చుని నిరసన తెలియజేస్తున్న ఎస్ఎస్ఎ ఉద్యోగులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

స్థానిక కలెక్టరేట్ వద్ద సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపట్టిన నిరవధిక సమ్మె ఆదివారం 12వ రోజుకు చేరడంతో సమగ్ర శిక్ష ఉద్యోగులు అర్ధనగ్నంగా తమ నిరసనను తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని, సమాన పనికి సమాన వేతనమివ్వాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు. ఉద్యోగుల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తున్న సిఎం జగన్ త్వరలో ఉద్యోగులే ఇంటికి పంపిస్తారన్నారు. జగన్ తన పాదయాత్ర సందర్భంగా కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేస్తానని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని పేర్కొన్నారు. ఏ ప్రభుత్వమూ శాశ్వతం కాదని, ఎన్నో ప్రభుత్వాలను ఇంటికి పంపించిన చరిత్ర ఉద్యోగులకు ఉందని గుర్తు చేశారు. ఇప్పటికే ఆయన మాట తప్పి, మడమ తిప్పారని, ఇక తేల్చుకోవాల్సింది ఉద్యోగులేనన్నారు. ఈ పోరాటానికి అన్ని ఉపాధ్యాయ సంఘాలు మద్దతు తెలుపుతున్నాయని సమగ్ర శిక్షలో పనిచేస్తున్న అన్ని విభాగాల ఉద్యోగులను విద్యాశాఖలో విలీనం చేసి రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు పిఆర్‌సి అమలు చేయకుండా నెలలు తరబడి వేతనాలు విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం అన్యాయంగా వ్యవహరిస్తుందని విమర్శించారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుతం ఉన్న పార్ట్ టైం విధానాన్ని రద్దుచేసి ఫుల్ టైం కాంట్రాక్టు విధానాన్ని అమలు చేయాలని కోరారు.

జగన్ పాలనలో నవ మోసాలు :'బత్యాల'

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి గొప్పగా చెప్పుకుంటూ డప్పు కొట్టుకొంటున్న నవరత్న సంక్షేమ పథకాలు అన్నీ ఒట్టి బూటకమని, అవి రాష్ట్ర ప్రజానీకాన్ని నిలువునా మోసం చేసే నవ మోసాలని రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్యాల చెంగల్రాయుడు పేర్కొన్నారు. సిఎం జగన్ ఎన్నికల మేనిఫెస్టోలో భాగంగా పాదయాత్రలో ఇచ్చిన హామీలు, వాటి అమలుపై బత్యాల తన కార్యాలయంలో పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ హామీల అమలులో కనీసం 15 శాతం కూడా అమలుకు నోచుకోలేదని , ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేశామని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. చంద్రబాబు ప్రభుత్వం అమలు చేసిన 120 సంక్షేమ పథకాలను రద్దుచేసి ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ సబ్‌ప్లాన్ నిధులను దారి మళ్లించి ఆయా వర్గాల వారికి పూర్తిగా అన్యాయం చేశారని అన్నారు. నిరుద్యోగులకు ప్రతి ఏటా జాబ్ కేలండర్, అంగన్వాడీలకు తెలంగాణ కన్నా వేయి రూపాయలు అదనంగా వేతనం, మద్య నిషేధం, రైతులకు ఉచిత విద్యుత్, ఉద్యోగులకు సిపిఎస్ రద్దు వంటి అనేక హామీలు నీటి మీద రాతల్లా మోసం చేశారని విమర్శించారు. అన్నమయ్య డ్యామ్ తెగిపోయి నేటికి రెండేళ్లు పూర్తయినప్పటికీ నిర్మాణానికి నోచుకోలేదని, వరద బాధితులకు పూర్తి సహకారం అందలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.తప్పుడు లెక్కలు చూపి ప్రజలను మోసం చేయాలనుకుంటే ప్రజలే తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్, అధికార ప్రతినిధి అద్దేపల్లి ప్రతాప్‌రాజు, ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి మందా శ్రీనివాసులు, కొండయ్య నాయుడు, డిఆర్ఎల్ మణి, అబుబకర్, టిడిపి, కార్యకర్తలు పాల్గొన్నారు. **టిడిపిలోకి 50 కుటుంబాలు చేరిక** టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రాజంపేట నియోజకవర్గ ఇన్‌ఛార్జి బత్యాల చంగల్ రాయుడు సమక్షంలో 50 కుటుంబాలు పార్టీలో చేరాయి. తెలుగుయువత అసెంబ్లీ ఉపాధ్యక్షులు తులవ నరసింహారావు ఆధ్వర్యంలో వైసిపి నాయకులు మహంకాళి నరసి ంహ, పైడాకుల పవన్, గొట్టిముక్కల పవన్, మోతుకూరి పవన్, సతీష్, మేరువు శివతో పాటు సుమారు 50 కుటుంబాల వారు స్వచ్ఛందంగా వైసిపిని వీడి టిడిపిలోకి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి నాయకుల పై పూర్తిగా నమ్మకం కోల్పోయామని, అందుకే ఆ పార్టీని వీడి టిడిపిలోకి బత్యాల సమక్షంలో చేరామని తెలిపారు. కార్యక్రమంలో బోయినపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు గొంటుముక్కల పెంచలరావు, మేరువ సుబ్బరాయుడు, టిఎన్‌టియుసి అసెంబ్లీ ఆర్గనైజింగ్ సెక్రటరీ భోగా మురళీకృష్ణ, టిఎన్ఎస్ఎఫ్ నాయకులు తులవ సాయి, ప్రభాకర్ పాల్గొన్నారు.



పార్టీలో చేరిన వారితో బత్యాల చంగల్‌రాయుడు

'పంచాయతీరాజ్ సదస్సుకు తరలిరండి'

ప్రజాశక్తి-రాయచోటి

ఈనెల 3న విజయవాడ నగరంలోని తాడేపల్లి సికె కన్వెన్షన్ హాల్లో జరగనున్న రాష్ట్ర స్థాయి పంచాయతీరాజ్ సదస్సును జిల్లాలోని సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తరలిరావాలని సర్పంచ్‌ల సంఘం రాష్ట్ర కార్యదర్శి, పెమ్మాడపల్లి సర్పంచ్ పల్లపు వాసు పిలుపునిచ్చారు.ఆదివారం పట్టణంలోని టిడిపి కార్యాలయంలో మాజీ సర్పంచ్ బసయ్యతో కలిసి విలేకరులతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేసిన నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర అధ్యక్షులు వైవిబీ రాజేంద్రప్రసాద్, సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వానపల్లి లక్ష్మీ ముత్యాలరావుల ఆధ్వర్యంలో జరిగే సదస్సులో గ్రామ పంచాయతీల గురించి, సర్పంచ్‌లు ఎదుర్కొంటున్న సమస్యలపైన చర్చించడం జరుగుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని గ్రామపంచాయతీలకు పంపిస్తున్న నిధులన్నీ రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టిస్తూ గ్రామపంచాయతీ వ్యవస్థను నిర్వీర్యం చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సదస్సుకు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరవుతున్నారని తెలియజేశారు. సదస్సుకు రాష్ట్రంలోని సర్పంచ్‌లు,ఎంపిటిసిలు, జడ్‌పిటిసిలు జిల్లా పరిషత్ చైర్మన్‌తో పాటు కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, మాజీ సర్పంచ్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

నేడు స్పందన రద్దు : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

నూతన సంవత్సరం సందర్భంగా జగనన్నకు చెబుదాం, స్పందన అర్జీల స్వీకరణ కార్యక్రమాన్ని తాత్కాలికంగా రద్దు చేస్తున్నట్లు కలెక్టర్ గిరీష ఒక ప్రకటనలో తెలిపారు. అర్జీదారులు ఈ విషయాన్ని గమనించి స్పందన ఫిర్యాదులను సమర్పించేందుకు కలెక్టరేట్‌కు రావద్దనిలో తెలిపారు.

'గంటా'తో పవన్ కుమార్ భేటీ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

మాజీ మంత్రి పసుపులేటి బ్రహ్మయ్య తనయుడు పసుపులేటి పవన్‌కుమార్ నియోజకవర్గ టిడిపి నేత గంటా నరహరి నివాసంలో ఆదివారం ప్రత్యేకంగా భేటీ అయ్యారు. ఎన్నికలవేళ నియోజకవర్గంలో పట్టు సాధించడానికి తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామని, ఎన్నికల ప్రచారంలో సైతం తమ గంటా వెంట నడుస్తామని పవన్ హామీ ఇచ్చినట్లు సమాచారం.



పవన్‌కుమార్‌తో మాట్లాడుతున్న గంటా నరహరి

అర్ధనగ్న ప్రదర్శన

మున్సిపల్ కార్మికుల వినూత్న నిరసన

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

మున్సిపల్ కార్మికులు చేపట్టిన రాష్ట్ర వ్యాప్త సమ్మె 6వ రోజు భాగంగా స్థానిక మున్సిపల్ కార్యాలయం వద్ద రాయచోటి మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు అర్ధ నగ్న ప్రదర్శన తో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ యూనియన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు చెన్నయ్య, రాంబాబు మాట్లాడుతూ గడచిన నాలుగున్నర సంవత్సరాలుగా మున్సిపల్ ఉద్యోగ, కార్మికులు తమ సమస్యల పరిష్కారం చేయాలని ప్రభుత్వ పెద్దలకు అభ్యర్థించి, వినతులు సమర్పించారని చెప్పారు. పరిష్కారం కానందున విసిగి వేసారిన కార్మికులు సమ్మెబాట పట్టాల్సి వచ్చిందని చెప్పారు. ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేతగా పాదయాత్ర సందర్భంగా ఒక సంవత్సరం ఓపిక పట్టండి మన ప్రభుత్వం వచ్చిన 6 నెలల లోపే కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులందరిని రెగ్యులర్ చేస్తామని, పనికి తగ్గ వేతనం చెల్లిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చాక గాలికి వదిలేశారని వాపోయారు. కార్మిక శాఖ ప్రతిపాదనల మేరకు జిఒ 30 ప్రకారం పంపు ఆపరేటర్లు, అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ వర్కర్స్,వర్క్ ఇన్‌స్పెక్టర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, బిల్ కలెక్టర్లు, స్ట్రీట్ లైటింగ్, టౌన్ ప్లానింగ్, ఆఫీసు నిర్వహణ కార్మికులకు వేతనాలు పెంచుతామని మూడేళ్లుగా హామీలతోనే సరిపెడుతున్నారని విమర్శించారు. 10-15 ఏళ్లుగా నైపుణ్యంతో కూడిన పనులు నిర్వహిస్తున్న ఇంజినీరింగ్ కార్మికులకు టెక్నికల్ వేతనాలు చెల్లించకుండా ప్రభుత్వం దాగా చేస్తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కార్మికులకు ఆదాయ పరిమితితో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలను అమలు చేస్తామని హామీ ఇచ్చినప్పటికీ ఫలితం లేకుండా పోయిందని చెప్పారు. పట్టణాల విస్తీర్ణం, జనాభా పెరుగుదల దృష్ట్యా కార్మికులను పెంచడం లేదన్నారు. ఈ సమ్మెతోనైనా రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలిగి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని కోరారు. కార్యక్రమంలో సిద్దయ్య, శిద్దముల్లు, రవికుమార్, వై.వెంకటరమణ, మంగమ్మ, రమణమ్మ, పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న మున్సిపల్ కార్మికులు

టిడిపి అధికారంలోకి రావాలి

ప్రజాశక్తి-మదనపల్లి

ప్రజల జీవితాల్లో సరికొత్త వెలుగులు రావాలంటే టిడిపి అధికారంలోకి రావాలని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని టిడిపి ఎన్‌ఆర్ఐ విభాగం నాయకులు లోకేష్ కొణిదెల ఆకాంక్షించారు. నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర స్ఫూర్తితో నాయకులు, కార్యకర్తలు పనిచేయాలన్నారు. తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలతోపాటు అనుబంధ విభాగాలకు శుభకాంక్షలు తెలిపారు.



చంద్రబాబుతో లోకేష్ కొణిదెల

కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి : సిఐటియు

ప్రజాశక్తి- జమ్మలమడుగు

స్థానిక ఆర్‌టిసి డిపోలో పనిచేస్తున్న స్వీపర్లకు ప్రభుత్వం రూ.11,202 ఇస్తే, కటింగ్‌ల పేరుతో కాంట్రాక్టర్ కేవలం రూ.6,900 ఇస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి బి. మనోహర్, పట్టణ కార్యదర్శి విజయ్ ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. సొమ్ము ఒకరుది, సోకు ఒకరిది అన్నట్టు కాంట్రాక్టర్ వ్యవహరిస్తున్నారని తెలిపారు. ఇఎస్ఐ, పిఎఫ్ కట్టకుండా స్వాహా చేసు_న్నారని పేర్కొన్నారు. కాం ట్రాక్టర్‌ను విచారించి బ్లాక్ లిస్టులో పెట్టాలన్నారు. వెంటనే జమ్మలమడుగు డిపో మేనేజర్ జోక్యం చేసుకొని కార్మికులకు న్యాయం చేయాలని కోరారు.



బాధితులకు చెక్కును అందిస్తున్న సాయివికాస్‌రెడ్డి

కేన్సర్ బాధితుడికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-చిట్వేలి

మండల పరిధిలోని రాజు కుంట పంచాయితీ, అనుంపల్లి గ్రామానికి చెందిన మాదినేని చంద్రశేఖర్‌కు ఓబులవారిపల్లె ముక్కారూపానంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఆయన కుమారుడు ముక్క సాయి వికాస్ రెడ్డి ఆదివారం అనుంపల్లిలో చికిత్స కోసం రూ.50వేలు చెక్కును అందించారు. ఈ సందర్భంగా బాధితులు మాట్లాడుతూ నిరుపేదలమైన తమను ఆదుకున్న సాయివికాస్‌రెడ్డిని మరచిపోమని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం రాజు కుంట సర్పంచ్ గుత్తి నరసింహ మాట్లాడుతూ మా గ్రామమే కాకుండా మండలంలో ఆపదలో ఉన్న వారికి రూపానంద రెడ్డి ఫౌండేషన్ ద్వారా ఆర్థిక సహాయం అందజేస్తూ తమ దాతృత్వాన్ని చాటుకున్నారని కొనియాడారు. కార్యక్రమంలో,నాగరాజు నరసయ్య, బాబు, నాగేశ్వర, సుధాకర్, సుబ్బరాయుడు, ఈశ్వరయ్య, రమేష్, వేణుగోపాల్, వెంకటరమణ, కుమార్, శివయ్య, అనుంపల్లి గ్రామ ప్రజలు, బత్తిన వేణుగోపాల్ రెడ్డి, ముక్కా వారి పల్లి సర్పంచ్ అరవ శ్రీధర్, సాలవ రమణ రాజు , గెద్ద పెంచలయ్య , కిరణ్, సురేష్ ,తదితరులు పాల్గొన్నారు.



ఆలయానికి వస్తు సామగ్రిని అందిస్తున్న ఎన్ఆర్ఐ

ఆలయానికి బీరువా, మైక్‌సెట్ వితరణ

ప్రజాశక్తి-పెనగలూరు

మండల పరిధిలోని సింగనమల గ్రామంలోని పురాతన వామనమూర్తి ఆలయానికి ఎన్ఆర్ఐ దాతల సాయంతో నూతన బీరువా, మైక్‌సెట్, టేబుల్ వంటి రూ. 60వేలు విలువ చేసే వస్తు సామగ్రిని గ్రామంలోని ఎన్నారై వితరణ చేశారు. గ్రామంలోని గుండ్లూరు సుబ్బరాయుడు ఆలయ అర్చకులకు నాగరాజు శర్మకు ధూప దీప నైవేద్యాలకు పదివేల రూపా యలు అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్ద యానాదయ్య మాట్లాడుతూ ఆలయానికి ఎన్ఆర్ఐ చెన్నూరు మల్లికార్జున, నల్లిబోయిన నరేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. అరుదైన వామనమూర్తి పురాతన ఆలయం సింగనమల గ్రామపంచాయతీలో ఒకటే ఉందని, ఆలయ నిర్మాణం రాజుల కాలం నాటి చరిత్ర కలిగిన కట్టడాలకు ప్రసిద్ధి గాంచిదని అన్నారు. కార్యక్రమంలో గుండ్లూరు వెంకటేష్, గుండ్లూరు మహేంద్ర, గ్రామస్తులు పాల్గొన్నారు.



పుస్తక పఠన కేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా చైర్మన్ మధుబాల

పుస్తక పఠనంతోనే విజ్ఞానం

ప్రజాశక్తి-కలికిరి

పుస్తక పఠనంతోనే విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చునని జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ మధుబాల తెలిపారు. ఆదివారం స్థానిక చదివే వాండ్లపల్లి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల ఇందిరమ్మ కాలనీలో గ్రంథాలయ అధికారి విజయకుమార్ ఆధ్వర్యంలో పుస్తక నిక్షిప్త కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని, పుస్తక పఠనం ద్వారా మానసిక ప్రశాంతత దొరుకుతుందని అన్నారు. మీ తీరిక సమయాన్ని సద్వినియోగం చేసుకుని విజ్ఞాన వంతులు కావాలని ఆకాంక్షించారు. విద్యార్థులు గ్రంథాలయ పీరియడ్‌ను ఉపయోగించుకుని మీ మేథస్సుకు పదును పెట్టాలని అన్నారు. నిరుద్యోగ యువతకు ఇటీవల గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదలైనదని, గ్రూప్-2కు సంబందించిన పుస్తకాలు శాఖగ్రంథాలయం కలికిరిలో దొరుకుతాయని, అందరూ లైబ్రరీని ఉపయోగించుకుని ఉద్యోగాలు సాదించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లాపరిషత్ ప్రధాన ఉపాధ్యాయులు సంపత్‌కుమార్. జడ్‌పిటిసి పద్మజ, లోకవర్ధన్, ఉపాధ్యాయులు, గ్రంథాలయం సిబ్బంది, పుస్తక నిక్షిప్త కేంద్రం నిర్వాహకులు శకుంతలమ్మ, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

హార్సిలీహిల్స్‌లో పటిష్ట బందోబస్తు

ప్రజాశక్తి-బి.కొత్తకోట



ఎస్‌హెచ్‌ఒ ప్రశాంత్

నూతన సంవత్సరం వేడుకలను పురస్కరించుకొని ప్రముఖ పర్యాటక కేంద్రమైన హార్సిలీహిల్స్ వద్ద పటిష్ట భద్రతను ఏర్పాటు చేసినట్లు ఎస్‌హెచ్‌ఒ ప్రశాంత్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ న్యూ ఇయర్ వేడుకలకు హార్సిలీహిల్స్ కు పెద్ద ఎత్తున పర్యాట కులు తరలివచ్చే అవకాశం ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ సంఘ టనలు చోటు చేసుకోకుండా సుమారు 40 మంది సిబ్బందితో గస్తీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కొండపైకి వెళ్లే ప్రతి ఒక్క వాహనాన్ని కొండ కింద ప్రాంతంలో టోల్ గేట్ వద్ద క్షుణ్ణంగా తనిఖీ చేసి పైకి అనుమతిస్తున్నాని చెప్పారు. కొండపైకి వెళ్లే పర్యాటకులు మద్యం, గుట్కా లాంటి నిషేధిత వస్తువులను తరలిస్తే ఎటువంటి పరిస్థితుల్లో కూడా అనుమతించబోమని స్పష్టం చేశారు. ప్రభుత్వ నిబంధనలను ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు ప్రశాంత వాతావరణంలో వేడుకలు జరుపుకోవాలని సూచించారు.

ఈ ఏడాదిలో కాంగ్రెస్‌కు ఉజ్వల భవిష్యత్తు

ప్రజాశక్తి - వేంపల్లె

ఈ ఏడాది 2024లో కాంగ్రెస్ పార్టీకి ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని పిసిసి మీడియా చైర్మన్ ఎన్.తులసిరెడ్డి పేర్కొన్నారు. స్థానికంగా ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. అటు కేంద్రంలో ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి పదేళ్ల అరణ్యవాసం ముగిసిందన్నారు. ప్రజలు మార్పు కోరుకొంటున్నట్లు చెప్పారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని విధాలా వైఫల్యం చెందిందని విమర్శించారు. రూ.115 లక్షల కోట్లు అప్పు చేసి దేశాన్ని రుణ భారత్‌గా చేసినట్లు తెలిపారు. నౌకాశ్రయాలు, విమానాశ్రయాలు, రైల్వే స్టేషన్లు, ప్రభుత్వ రంగ స్థలాలను కారు చౌకగా అమ్మేస్తున్నట్లు తెలిపారు. వంట గ్యాస్, పెట్రోల్, డిజల్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నట్లు చెప్పారు. నిరుద్యోగం విలయతాండవం చేస్తోందన్నారు. పార్లమెంటును కాపాడలేని బిజెపి ప్రభుత్వం దేశాన్ని ఏమి కాపాడుతుందని తులసిరెడ్డి ప్రశ్నించారు. రాష్ట్రానికి బిజెపి ప్రభుత్వం తీరని ద్రోహం చేసిందని పేర్కొన్నారు. ప్రత్యేకహోదాకు పంగనామాలు పెట్టిందన్నారు. ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజికి తిలోదకాలిచ్చినట్లు చెప్పారు. కడప జిల్లాలో ఉక్కు కర్మాగారానికి స్వస్తి పలికి, పోలవరాన్ని ప్రశ్నార్థకం చేసిందని విమర్శించారు. . కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు సుబ్రమణ్యం, రామకృష్ణ, చెన్నకేశవ, బద్రి, రాఘవయ్య, వినయ్, అమర్ పాల్గొన్నారు.

డిపోను వెంటనే పునః ప్రారంభించాలి

ప్రజాశక్తి-బి.కొత్తకోట



నిరసన వ్యక్తం చేస్తున్న అఖిలపక్ష నాయకులు

లాభాల బాటలో నడుస్తున్న బి.కొత్తకోట ఆర్‌టిసి డిపోను నష్టాల సాకుతో మూసివేసి నేటికి 17 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రతి ఏటా నిర్వహించే నిరసనలో భాగంగా సిపిఐ, కాంగ్రెస్, టిడిపి, ఎంఆర్‌పిఎస్, బాస్, ఎఐటియుసి తదితర పార్టీలు, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక జ్యోతిచౌక్‌లో వినూత్న పద్ధతిలో 17 సంవత్సరాల వర్ధంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. డిపో మూసివేత సందర్భంగా రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు కలిసి 15 రోజులు పాటు నిర్వహించిన ఆందోళనల కార్యక్రమాల వార్తలను ప్రచురించిన వివిధ పత్రికల క్లిప్పింగులతో కూడిన బ్యానర్‌ను ప్రదర్శించి, ఆర్‌టిసి బస్సు చిత్రపటానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. పట్టణానికి చీకటి రోజనే తెలిసే విధంగా నల్ల జెండాలు, చొక్కాలను ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా హమాలీ యూనియన్ సంఘం నాయకులు బాలాజీ మాట్లాడుతూ 17 సంవత్సరాల క్రితం మూసివేసిన ఆర్‌టిసి డిపోను పునః ప్రారంభించాలన్నారు. బి.కొత్తకోట నగర పంచాయతీగా అభివృద్ధి సాధించిన తర్వాత వ్యాపార పరంగా ఎంతో అభివృద్ధి సాధిస్తోందన్నారు. కర్ణాటకకు సరిహద్దుగా ఉండడంతో ప్రజల రాకపోకలకు ఎక్కువగా జరుగుతు న్నాయన్నారు. ముఖ్యంగా మదనపల్లి, ములకలచెరువు, బాగేపల్లి, అంగళ్లు, గుర్రంకొండ తదితర ప్రాంతాలకు వ్యాపారులు,విద్యార్థులు, ఉద్యోగులు నిరంతరం రాకపోకలు చేస్తున్నారన్నారు.అంతేకాకుండా ప్రస్తుతం ఆర్‌టిసికి ఆదాయం పెరిగిందన్నారు. దృష్టిలో ఉంచుకొని ఆర్‌టిసి అధికారులు,స్థానిక ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని ఆర్టీసీ డిపో పునఃప్రారంభానికి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

టిడిపి గెలుపే ధ్యేయం: 'దాసిరిపల్లి'



టిడిపి నాయకులతో మాట్లాడుతున్న దాసిరిపల్లి జయచంద్రారెడ్డి

ప్రజాశక్తి-ములకలచెరువు

వచ్చే సార్వత్రిక తంబళ్లపల్లిలో టిడిపి జెండా ఎగురవేయడమే తమ లక్ష్యమని నియోజకవర్గ టిడిపి నాయకులు దాసిరిపల్లి జయచంద్రారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం తంబళ్లపల్లె, కురబలకోట మండలాల్లో జయచంద్రారెడ్డి సుడిగాలి పర్యటన చేసి సీనియర్ నాయకులను కలిసి వారి సూచనలు, సలహాలు తీసుకున్నారు. రెడ్డికోట పంచాయతీలో దశాబ్దాలుగా ప్రజల మనిషిగా గుర్తింపు తెచ్చుకున్న మాజీ సర్పంచ్ పద్మనాభరెడ్డిని కలుసుకొని ఆప్యాయంగా పలకరించి క్షేమ సమాచారాలు అడిగి తెలుసుకున్నారు. నేటి రాజకీయ పరిణామాలపై ఆయనతో చర్చించి పలు సూచనలు సలహాలు స్వీకరించారు. పర్ల గొల్లవారి పల్లిలోని నల్లపరెడ్డి కుటుంబీకుల దేవర పెద్ద తిప్పారెడ్డిని కలుసుకొని ఆప్యా యంగా పలకరించి రాజకీయ సలహాలు సూచనలు అడిగి తెలుసుకున్నారు. మదనపల్లి వెళ్లి చల్లపల్లి భాస్కర్‌రెడ్డిని కలసి రాజకీ యాలపై చర్చించారు. అనంతరం కురబలకోట మండలం ముదివేడు పంచాయతీ సీనియర్ నాయకుడు భూమిరెడ్డి సురేందర్‌రెడ్డిని కలిసి తమకు సహకరించాలని కోరారు. అనంతరం ముదివేడు క్రాస్ రోడ్‌లో టిడిపి కార్యకర్తలు జయచంద్రారెడ్డిని సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన వారిని పేరుపేరునా ఆప్యాయంగా పలకరిస్తూ కార్యకర్తలు రాబోయే ఎన్నికల్లో తంబళ్లపల్లి నియోజకవర్గంలో టిడిపి జెండా రెపరెపలాడడానికి కాలసికట్టుగా కృషి చేద్దామని పిలుపునిచ్చారు. తంబళ్లపల్లె నియోజకవర్గం లో సీనియర్ నాయకుల సలహాలు సూచనలు పాటించి నేటి తరం నిరుద్యోగ యువత భవిష్యత్ ప్రణాళిక కోసం టిడిపిని గెలిపించుకోవడం అవసరమన్నారు. నారా చంద్రబాబు నాయుడు సూచనల మేరకు టిడిపి గెలుపుకోసం అహర్నిశలు పాటు పడతామని అన్నారు.కార్యకర్తలు ఇప్పటి నుంచే సమాయాత్తం కావాలని కోరారు. జయచంద్రారెడ్డి వెంట మంత్రి గిరిధర్ రెడ్డి, మార్కిరి ఆంజనేయ రెడ్డి, మాజీ సర్పంచ్ మస్తాన్‌రెడ్డి, దాదం లోకనాథ్‌రెడ్డి, బీరాంగి సుబ్బన్న,తరుగు శివారెడ్డి, బిసి నాయకుడు శివరాం, మైనార్టీ నాయకుడు ఫీజులు, కందుకూరు వెంకటేశ్వర్ రెడ్డి, కోటిరెడ్డి, నాగిరెడ్డిలు పాల్గొన్నారు.



కేలండర్, డైరీని ఆవిష్కరిస్తున్న యుటిఎఫ్ నాయకులు

ఉద్యమాల ద్వారానే సమస్యల పరిష్కారం : యుటిఎఫ్

ప్రజాశక్తి-బద్వేల్

పోరాటాలు, ఉద్యమాల ద్వారా మాత్రమే సమస్యలు పరిష్కారమవుతాయని యుటిఎఫ్ కడప జిల్లా అధ్యక్షులు మాదన విజయ కుమార్ పేర్కొన్నారు.ఆదివారం ఉదయం బద్వేల్ పట్టణంలోని మండల విద్యాశాఖాధికారి కార్యాలయం వద్ద యుటిఎఫ్ డైరీ, క్యాలెండర్లను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వాట్లడుతూ ఉద్యమాలు, పోరాటాలు లేకుండా ఉద్యోగ, ఉపాధ్యాయుల ఏ ఒక్క సమస్య పరిష్కారం కాలేదన్నారు. తమ ముందు తరం నాయకులు ఎన్నో పోరాటాల ద్వారా, త్యాగాల ద్వారా ఉద్యోగ ఉపాధ్యాయులకు సౌకర్యాలను, హక్కులను సాధించి పెట్టారన్నారు. దురదృష్టవశాత్తు నేటి పాలకుల విధానాల వల్ల సౌకర్యాలు, హక్కులు ఒక్కొక్కటి కనుమరుగవుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒపిఎస్ అమలు చేస్తామని హామీ ఇచ్చి సిఎం జగన్ మాట తప్పారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి డి.గురు ప్రసాద్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఎస్.ఓబుల్ రెడ్డి, యుటిఎఫ్ బద్వేలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.దేవానందం, కె.సుధాకర్, ట్రెజరర్ ఎ.గుర్రయ్య, మండల గౌరవాధ్యక్షులు ఎస్.సుబ్బరాజా, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు టి.శివ ప్రసాద్, జిల్లా కౌన్సిల్ సభ్యులు పాల శ్రీనివాసులరెడ్డి, ఎస్.చెన్నయ్య, పి.వి.చంద్రశేఖర్, ఎం.నరేష్, కె.ఈశ్వరయ్య, ఎ.వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

దుప్పట్లు పంపిణీ

ప్రజాశక్తి - కడప అర్బన్



దుప్పట్లు పంపిణీ చేస్తున్న ప్రకాష్

సెవెంత్ డే అడ్వంటిస్ట్ సెక్సన్ సంస్థ ఆధ్వర్యంలో ఫుట్‌పాత్‌పై ఉన్న వారికి దుప్పట్లు పంపిణీ చేశారు. ఆదివారం ఆశాఖ మంత్రి మిని స్ట్రీస్ శాఖ తరుపున కడప నగరంలోని నిరాశ్రాయులకు, ఆనాథలకు ఆహారం, దుప్పట్లు అందజేశారు. కార్యక్రమంలో ఆ శాఖ డైరెక్టర్ కె. ప్రకాష్, సంఘ పెద్దలు పాల్గొన్నారు.



టిడిపి నాయకులు, కార్యకర్తలతో శ్రీనివాసరెడ్డి, మాధవి

టిడిపి పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్తాం

ప్రజాశక్తి - కడప అర్బన్

టిడిపి పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు శ్రీనివాసరెడ్డి, కడప నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాధవి పేర్కొన్నారు. ఆదివారం నగరంలోని 4 వ డివిజన్ బుడ్డాయపల్లెలో 'బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ' కార్యక్రమం నిర్వహించారు. ప్రజలకు టిడిపి అమలు చేయబోయే పథకాల గురించి వివరించారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌ఛార్జి సుంకర శ్రీనివాస్, నగర అధ్యక్షులు సానపు రెడ్డి శివకొండా రెడ్డి, యాటగిరి రాంప్రసాద్,ఆవుల వెంకటేష్, ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

అన్నదానం గొప్పది

ప్రజాశక్తి-కడప సిటీ

అన్నదానం గొప్పదని జిల్లా బిసి సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ నాగరాజు పేర్కొన్నారు. నగరంలోని రాజారెడ్డి వీధిలో అన్నదాన కార్యక్రమాన్ని సిఆర్ఐ సుబ్బారెడ్డి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ సిఆర్ఐ సునీల్ జయంత్ ఆధ్వర్యంలో ఫ్రాంక్లిన్ సహకారంతో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా బీసీ సంక్షేమ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ హాజరై మాట్లాడారు. నూతన సంవత్సరం ప్రారంభమవుతున్న శుభ సందర్భంగా అన్నదానం చేయడం ఎంతో శుభపరిణామమని తెలిపారు. కార్యక్రమంలో సిఆర్ఐ దినేష్ కుమార్, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్టాపన కోసం కృషి

ప్రజాశక్తి - కడప అర్బన్

రేనాటి చంద్రుడు, అభినవ దానకర్ణుడిగా పేరొందిన బుడ్డా వెంగళరెడ్డి విగ్రహాన్ని కడప నగరంలో ప్రతిష్ఠించేందుకు కృషి చేద్దామని వక్తలు ముక్తకంఠంతో పేర్కొన్నారు. ఆయన 123వ వర్ధంతి సందర్భంగా ఆదివారం స్థానిక వైఎస్సార్ మెమోరియల్ ప్రెస్‌క్లబ్‌లో రాయలసీమ టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి కొండూరు జనార్దన రాజు నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఈ అంశంపై పలువురు వక్తలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేశారు. తొలుత ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ హరీంద్రనాథ్ మాట్లాడుతూ కష్టకాలంలో ఆదుకునే మానవత్వానికి నిదర్శనమైన, స్ఫూర్తిదాయకమైన కీర్తికి శాశ్వతత్వం కల్పిద్దామన్నారు యోగి వేమన విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యులు ఆచార్య మూల మల్లికార్జునరెడ్డి మాట్లాడుతూ19వ శతాబ్దంలో తమ ప్రాంతంలో కరువు కరాళనృత్యం చేస్తున్నప్పుడు మూడు నెలలపాటు మూడుపూటల వారి ఆకలి తీర్చిన బుడ్డా వెంగళరెడ్డి దాతృత్వం భావితరాలకు స్ఫూర్తినిస్తుందన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ వెంగళరెడ్డి దాతృత్వం గురించి విస్తృత ప్రచారం చేయాలని, భావితరాలకు అవగాహన కల్పించాలని కోరారు. రైతు నాయకుడు దేవగుడి చంద్రమౌళీశ్వర్‌రెడ్డి ఈ సందర్భంగా విగ్రహం కోసం తనవంతుగా రూ. లక్ష విరాళం ప్రకటించారు. కార్యక్రమంలో ఇంటాక్ జిల్లా చాప్టర్ కన్వీనర్ లయన్ మానస కె. చిన్నపరెడ్డి, చరిత్ర అధ్యాపకులు బాలగొండ గంగాధర్, ఎపి రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు జగన్‌మోహన్‌రెడ్డి, జిఎస్‌టి అసిస్టెంట్ కమిషనర్ మోరంరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, అధికారభాషా సంఘం సభ్యులు డాక్టర్ తవ్వా వెంకటయ్య, మానవతా సంస్థ ప్రతినిధి డాక్టర్ రామాంజులరెడ్డి పాల్గొన్నారు.

మండల సమస్యలు పరిష్కరిస్తాం

ప్రజాశక్తి-చెన్నూరు

మండలంలో ప్రజా సమస్యలపరిష్కారానికి కోట్లాదిరూపాయలతో చేపట్టామని కమలాపురం ఎమ్మెల్యే పోచం రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి అన్నారు. ఆయన ఆదివారం చెన్నూరు లక్ష్మీ నగర్‌లో డ్రెయినేజీ ప్రధాన కాలువ పనులకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లక్ష్మీనగర్ వాసులు ఇబ్బందులను గుర్తించి ఎంపీ అవినాష్ రెడ్డి నిధులనుండి 45 లక్షల రూపాయలతో రాజుల కాలనీ వద్ద నుండి, సరస్వతి నగర్, లక్ష్మీ నగర్, యానాదికాలని, గాంధీనగర్ ల మీదుగా బెస్త కాలనీ ప్రధాన డ్రెయినేజీ కాల్వను కలిపేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. రైతులకు ఇబ్బంది లేకుండా పంట పొలాల్లోకి వెళ్లేందుకు జెసిబి, డోజర్లు, ట్రాక్టర్లసాయంతో కంపచెట్లు తొలగించడం, గుంతలపడ్డ రోడ్లను గుంతలు పూడ్చి వేయడం వంటి పనులు చేపడుతామని చెప్పారు. కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ జి.ఎన్. భాస్కర్ రెడ్డి, జడ్‌పిటిసి ముదిరెడ్డి దిలీప్ రెడ్డి, ఎంపిపి చీర్ల సురేష్ యాదవ్, వైసిపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్.వి ఎస్ఆర్, సొసైటీ అధ్యక్షులు అల్లి శ్రీరామమూర్తి, వైసిపి సీనియర్ నాయకులు పెడబల్లె జయభారత్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు ఆర్ఎస్ఆర్, ఎర్ర సాని మోహన్ రెడ్డి, సర్పంచులు సిద్దిగారి వెంకట సుబ్బయ్య, తుంగ చంద్రశేఖర్ యాదవ్, సొంట్లం నారాయణరెడ్డి, సుదర్శన్ రెడ్డి, ఎంపిటిసిలు నిరంజన్ రెడ్డి, రఘురాం రెడ్డి, చంద్ర, నీలం వెంకటసుబ్బారెడ్డి, అన్నమయ్య, టిఎన్ మహేశ్వర్ రెడ్డి, హస్రత్ పాల్గొన్నారు.

మంటపంపల్లి ఎంపిటిసి టిడిపిలో చేరిక!

ప్రజాశక్తి- ఒంటిమిట్ట



సుంకేసుల బాషా

వైసిపికి చెందిన మంటపంపల్లి ఎంపిటిసి సుంకేసుల బాషా టిడిపిలో చేరుతున్నట్లు సమాచారం. ఆదివారం ఒంటిమిట్ట హరిత హోటల్‌లో తన ముఖ్య అనుచరులతో కలిసి పలువురికి ఒక విందు ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన విలేకర్లతో మాట్లాడుతూ తాను వైసిపి ఎంపిటిసిగా గెలిచినప్పటికీ ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేకపోయానని చెప్పారు. ప్రజలు కూడా తనను విమర్శిస్తుండడంతో తాను ఈ నిర్ణయానికి వచ్చానని తెలిపారు. టిడిపి నాయకులు గంట నరహరి తనను కలిసి టిడిపిలోకి ఆహ్వానించారని పేర్కొన్నారు. త్వరలో తాను పూర్తి వివరాలు పత్రికా ముఖంగా తెలియ జేస్తా నని చెప్పారు. కార్యక్రమంలో టిడిపి, వైసిపి నాయ కులు పాల్గొన్నారు.

'ఎవరికి టికెట్ ఇచ్చినా అంకితభావంతో పనిచేస్తా'

ప్రజాశక్తి - ఒంటిమిట్ట

రాజంపేట నియోజకవర్గంలో ఎవరికి టికెట్ ఇచ్చినా వారి విజయానికి అంకితభావంతో పనిచేస్తానని టిడిపి రాష్ట్ర మహిళా కార్యదర్శి ఓబినేని సుబ్బమ్మ పేర్కొన్నారు. ఆదివారం తన స్వగృహంలో అన్నమ య్య జిల్లా టిడిపి అధ్యక్షులు జగన్‌మోహన్ రాజు ఆధ్వర్యంలో కార్య కర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజంపేట నియో జకవర్గంలో ఎవరికి టికెట్ ఇచ్చినా అందరం కలిసికట్టుగా పనిచేసి విజయం సాధిస్తామని అన్నారు చంద్రబాబు నాయుడు కచ్చితంగా ముఖ్యమంత్రి కావడం ఖాయం అని చెప్పారు. టిడిపి అత్యంత మెజార్టీతో ప్రభుత్వ ఏర్పాటు చేస్తుందని పేర్కొన్నారు. అనంతరం ఓబినేని సుబ్బమ్మ మాట్లాడుతూ అంకితభావంతో పనిచేసి అధికమెజారిటీతో గెలిపించుకుంటామని అన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకలు పాల్గొన్నారు.



రోగులకు వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ మోహన్ సిద్ధార్థ, డాక్టర్ కావ్య

ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

ప్రజాశక్తి-రామాపురం

మారుమూల గ్రామాలలో ఏర్పాటు చేసే ఉచితవైద్య శిబిరాలను ప్రజలు చేసుకోవాలని డాక్టర్ మోహన్ సిద్ధార్థ పేర్కొన్నారు. మండలంలోని గువ్వల చెరువు శ్రీబాలాజీ విద్య కేతన్ హైస్కూల్, నీలకంఠరావుపేట ఎంపిపి ఉర్దూ పాఠశాలలో ఆదివారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటలు వరకు మద్రాసు రాఘవరెడ్డి జ్ఞాపకార్థం ఆయన మనవడు డాక్టర్ మోహన్ సిద్ధార్థ, డాక్టర్ కావ్యలు కడప సిద్ధార్థ న్యూరో కేర్ ఆస్పత్రి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉచిత వైద్య శిబిరంలో 250 మందికి వివిధ రకాల వ్యాధులకు సంబంధించిన వారికి చికిత్సలు చేసి మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ వైద్య పరీక్షల్లో మెదడు, వెన్నపూస, నరములు బలహీనత, పక్షవాతం, మూతి వంకర పోవడం, మూర్చ వ్యాధి, తలనొప్పి, నడుము నొప్పి, అరికాళ్ళు మంటలు, కాళ్లు లాగుట, నరాల బలహీనత .నిద్ర రానీ సమస్యలు. వివిధ రకాల సమస్యలపై వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో బండారు తిమ్మారెడ్డి రేఖం రామచంద్రయ్య, రెడ్డిబాబు, ముబారక్, సుబ్బయ్య, శీను పాఠశాల యజమాన్యం రేహనుమా బేగం, దర్బార్‌బాషా, శివయ్య రఘురాం పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలపై అవగాహన

ప్రజాశక్తి-వీరబల్లి

మండలంలో గత వారం రోజుల నుండి వికసిత్ భారత్ సంకల్పయాత్ర ముగిసింది. తాటిగుంటపల్లి పంచాయతీ లోని షికారుపాలెం, మట్లి పంచాయతీలోని సచివాలయం దగ్గర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో భాగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి గ్రామాలలో అవగాహన సమావేశాలను ఏర్పాటు చేశారు. అదేవిధంగా ఆఖరి రోజున సర్పంచ్ సోమారపు నాగార్జున చారి, తాటిగుంటపల్లి సర్పంచ్ గోపీనాథ్‌రెడ్డి, మట్లి అవగాహన సమావేశాలను నిర్వ హించారు. ఈ కార్యక్రమాలలో వారు మాట్లా డుతూ కేంద్రం, రాష్ట్రం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. కేంద్రం అందిస్తున్న 17 రకాల సంక్షేమ పథకాలను అందిస్తున్న కేంద్ర ప్రభుత్వాన్ని అటు రాష్ట్ర ప్రభుత్వాన్ని కొనియాడారు. ఆరోగ్యానికి సంబంధించిన ఆయు ష్మాన్ భవ పథకం ద్వారా పేద ప్రజలకు ఐదు లక్షల విలువగల కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యం పొందవచ్చునన్నారు. గ్యాస్ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి పేద మహిళలకు గ్యాస్ కనెక్షన్లు ఉచితంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. బ్యాంకుల ద్వారా సబ్సిడీ రుణాలు ఇన్సూరెన్స్ వంటి సౌకర్యాలు కల్పిస్తున్నారని చెప్పారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు, గర్భిణులకు, బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నామని చెప్పారు. కార్యక్రమంలో ఎంపిడిఒ మల్లేశ్వరి , ఇఒపిఆర్‌డి రామచంద్రారెడ్డి, ప్రభాకర్ ఇండియన్ గ్యాస్ యజమాని సుబ్బారెడ్డి, ఎపిఎం ఖాదరవల్లి, ఎపిఒ నాగరాజు, హౌసింగ్ ఎఇవెంకటేష్, సచివాలయ సిబ్బంది, వైద్య సిబ్బంది. ప్రకృతి వ్యవసాయ కో-ఆర్డినేటర్ మదుకర్ పాల్గొన్నారు. **తంబళ్లపల్లి :** మండలంలోని ఎర్రసానిపల్లె ,పంచాలమర్రి పంచాయతీలలో ఆదివారం కేంద్ర, రాష్ట్ర పథకాలపై ప్రజలకు అవగాహన సర్పంచ్‌లు సుగుణమ్మ, నాగేంద్రబాబు, ఎఒ రమణకుమార్ ల ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ఆయా శాఖల అధికారులు ప్రజలకు వివరించారు. పథకాల గురించి వాహనంలో ఏర్పాటు చేసిన టెలివిజన్ ద్వారా ప్రదర్శన ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో ఎంపిడిఒ సురేంద్రనాథ్, ఎపిఒ అంజనప్ప, ఎఇలు అశోక్, సుజాత, నాయకులు భద్ర, వెంకట్ రెడ్డి, మధుకర్ రెడ్డి,అధికారులు పాల్గొన్నారు.

గ్యారంటీ లేని జిపిఎస్ మాకొద్దు : 'కత్తి'

ప్రజాశక్తి - కడప అర్బన్

అధికారంలోకి వచ్చిన వారంలోనే సిపిఎస్‌ను రద్దుచేసి, ఒపిఎస్‌ను అమలు చేస్తామని చెప్పిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాట తప్పి, ఉద్యోగ ఉపాధ్యాయులను నిలువునా మోసం చేయడం దారుణమని మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం టిటిడి కల్యాణమండపంలో ఎస్‌టియు జిల్లా అధ్యక్షుడు పి.రమణారెడ్డి అధ్యక్షతన వార్షిక కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రతిపక్షనేతగా పాదయాత్ర సమయంలో ఇడుపులపాయ నుంచి ఇచ్ఛాపురం వరకు అడుగడుగునా, అధికారంలోకి వచ్చిన వారంలోనే సిపియస్ ను రద్దు చేసి, వెంటనే ఒపిఎస్‌ను అమలు చేస్తామని చెప్పిన మాటలు నీటిమూటల చందాన మారిపోయాయన్నారు. ముప్పై సంవత్సరాలు ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధులుగా ఉండి సేవచేసిన ప్రభుత్వ ఉద్యోగులు విరమణ తరువాత వారి జీవితాలకు భద్రత కలిగించే పెన్షన్ ఇవ్వడం ప్రభుత్వాల బాధ్యత అని చెప్పి, ఇప్పుడు మాత్రం ఆరోజు అవగాహన లేక హామీ ఇచ్చామని చెబుతూ, మాటమార్చి ప్రత్యామ్నాయంగా తలాతోక లేని జిపిఎస్‌ను అమలు చేయడం అన్యాయమన్నారు. ఉద్యోగుల నోట్లో మట్టి కొట్టేలా వ్యవహరిస్తున్న ప్రభుత్వ తీరుపై ఉద్యోగ, ఉపాధ్యాయులు ఆవేదనతో రగిలి పోతున్నారన్నారు. త్వరలోనే ఉద్యమకార్యాచరణ చేపట్టి, సమస్యలను పరిష్కరించే వరకు పోరాడతామన్నారు. కౌన్సిల్‌లో ఒపియస్‌ను తప్ప ఎటువంటి ప్రత్యామ్నాయాన్ని అంగీకరించేది లేదని ఏకగ్రీవ తీర్మానం చేశారు. కార్యక్రమంలో రాష్ట్రకార్యవర్గ సభ్యులు సుబ్రమణ్యంరాజు,గంటా మోహన్, బాలగంగిరెడ్డి, గురుకుమార్, దాదాపీర్, పురుషోత్తం, ఇలియాస్ బాష, బాలరాజు, అనంతపురం జిల్లా అధ్యక్షుడు జి.సూర్యుడు, చిత్తూరు జిల్లా అధ్యక్షుడు దేవరాజులరెడ్డి,జగన్ మోహన్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వై.వెంకట సుబ్బయ్య, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మండలశాఖల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి

క్రైం కార్నర్

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-కలకడ

అక్రమంగా తరలిస్తున్న మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకొని వ్యక్తిని అరెస్టు చేసినట్లు ఎస్‌క్మై తిప్పేస్వామి తెలిపారు. మండలంలోని ఎర్రకోటపల్లి పంచాయతీ పాపిరెడ్డిగారిపల్లికి చెందిన బాసు సాహెబ్ కుమారుడు షేక్ నూర్‌భాషా గ్రామానికి సమీపంలో చింత చెట్టు కింద ఇరవై రాయల్ ప్యాలెస్ క్వార్టర్ సీసాలను కలిగి ఉన్నట్లు సమాచారం రావడంతో తన సిబ్బందితో దాడులు నిర్వహించినట్లు తెలిపారు. ఈ దాడులలో మందు బాటిళ్లు స్వాధీనం చేసుకుని, నూర్‌బాషాను అరెస్టు చేసినట్లు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

జిల్లా సంబేపల్లి సబ్ స్టేషన్ సమీపంలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో శ్రీకాకుళం జిల్లాకు చెందిన ఎర్రయ్య అనే చిరు వ్యాపారి తీవ్రంగా గాయపడ్డారు. వివరాల్లోకి వెళితే పీలేరు నుంచి రాయచోటి వైపు వస్తున్నా బొలెరో వాహనం అతివేగంగా రోడ్డు పక్కనే కంటి అద్దాలు అమ్ముకుంటున్న చిరు వ్యాపారి పై దూసుకెల్లడంతో అద్దాలు చల్లాచెదురుగా పడి వ్యక్తికి గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే 108 వాహనం ద్వారా రాయచోటి ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. సమాచారం తెలుసుకున్న సంబేపల్లి పోలీసులు ఘటనా స్థలానికి వెళ్లి పరిస్థితిని పరిశీలించారు.